మా కలం.. మీ గళం..

# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 21   గురువారం 19 - 06 - 2025   పేజీలు: 8   వెల: 4

## రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల




2లో..



విమాన ప్రమాద దర్యాప్తులో

## కీలక విషయాలు

ప్రమాదానికి గురైన విమానం ఇంజిన్‌ను 3 నెలల క్రితమే మార్చినట్లు గుర్తింపు

రూ.4,091 కోట్ల భారీ బీమా క్లెయిమ్ అయ్యే అవకాశం

మన గళం డెస్క్ : అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. జూన్ 12న సంభవించిన ఈ దుర్ఘటనలో 274 మంది ప్రాణాలు 2లో..

ఇజ్రాయెల్ ఆర్థిక వ్యవస్థపై

## ఇరాన్ దాడుల దెబ్బ



- ఇరాన్ క్షిపణులను అడ్డుకునేందుకు ఇజ్రాయెల్‌కు భారీ ఖర్చు
- ఒక్క రాత్రి గగనతల రక్షణకే సుమారు రూ. 2,400 కోట్లు వ్యయం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయెల్ ఆర్థికంగా తీవ్ర భారం మోయాల్సి వస్తోంది. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణుల నుంచి తమ భూభాగాన్ని కాపాడుకు 2లో..

# మీకు అంత సీన్ లేదు

- పాక్‌తో కాల్పుల విరమణ.. ట్రంప్‌నకు గట్టి కౌంటర్ ఇచ్చిన ప్రధాని మోదీ!
- మీ జోక్యాన్ని ఎవ్వరూ అడగలేదంటూ ట్రంప్‌కి తేల్చిచెప్పారు



మన గళం, న్యూఢిల్లీ : భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపింది నేనే అంటూ పదేపదే చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి మోదీకి గట్టి డోస్ ఇచ్చారు. "మీకు అంత సీన్ లేదు" అని అర్థం వచ్చేలా క్లాస్ తీసుకున్నంత పనిచేశారు. మీ జోక్యాన్ని ఎవ్వరూ అడగలేదంటూ ట్రంప్‌కి తేల్చిచెప్పారు ప్రధాని మోదీ. భారత్, పాక్ మధ్య ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటనను ప్రధాని మోదీ ఖండించారు. జమ్ముకశ్మీర్‌పై భారత్-పాక్ మధ్య ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని కూడా స్పష్టం చేశారు. ఇక ముందు కూడా ఒప్పుకునే ప్రసక్తే లేదని అన్నారు. ట్రంప్ విజ్ఞప్తి మేరకు 35 నిమిషాల పాటు మోదీ ఫోన్ కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా.. "కాల్పుల విరమణపై పాక్‌తో మేం నేరుగా చర్చించాం. పాక్ విన్నపం మేరకు కాల్పుల విరమణపై చర్చించాం.



## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో

# గేమ్ ఛేంజర్




- ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం
- ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్
- రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు

మన గళం, అమరావతి : జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర్ణయంతో సరైన పరిష్కారం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిదర్శన మని పవన్ కొని యాడారు. కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబా టు లోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్ట ర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు.

ఇక నేనే రంగంలోకి

# దిగుతా




- కుప్పం మహిళ ఘటనపై కేఏ పాల్ తీవ్ర ఆగ్రహం
- బాధితురాలిని కొట్టిన వారిపై హత్యాయత్నం కేసు పెట్టాలని డిమాండ్

మన గళం డెస్క్ : చిత్తూరు జిల్లా కుప్పంలో చోటుచేసుకున్న అమానుష ఘటన, ఓ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన ఉదంతంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తానే రంగంలోకి దిగుతానని ఆయన హెచ్చరించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు తాను లేఖ రాశానని... తన లేఖకు వారం రోజుల్లోగా రిప్లై ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక విషయంలో చంద్రబాబును అభినందిస్తున్నానని... మహిళను కట్టేసి కొట్టిన విషయం తెలిసిన వెంటనే చంద్రబాబు స్పందించారని ప్రశంసించారు. కుప్పం ఘటనలో బాధితురాలిని కొట్టిన వ్యక్తులపై ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలని కేఏ పాల్ డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే శాశ్వత పరిష్కారాలు అవసరమని పాల్ నొక్కిచెప్పారు. "ఇలాంటి 2లో..

ఒక్క ఫోన్ కాల్‌తో

## అంతా పాయే



మన గళం, అమరావతి : సైబర్ నేరగాళ్ళు ఈ మధ్య మాలు కొత్త పుంతలు తొక్కుతూ అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వారికి ఫోన్ చేసి మీకు వివిధ పథకాల ద్వారా డబ్బులు పడేలాగా చేస్తాం అని మాయమాటల ద్వారా సైబర్ నేరాలు చేస్తున్నారు. ఈ విధంగా తాజాగా నున్న పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు మహిళలకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి మీకు తల్లికి వందనం పడలేదా మీ అక్కౌంట్ హోల్డ్ లో ఉంది అని చెప్పి వారి ద్వారా ఫోన్ నుండి పలు దఫాలుగా డబ్బులు వేరొక అక్కౌంట్ కు పంపించుకుని మోసం చేశారు అప్పటికే ప్రభుత్వ పథకం డబ్బులు కోసం ఎదురుచూస్తున్న ఆ తల్లులు వారి 2లో..




## లోకేష్‌ను అభినందించిన అమిత్ షా

మన గళం, న్యూఢిల్లీ : మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈరోజు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంత్రి సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాల పాటు కేంద్రమంత్రితో లోకేష్ చర్చించారు. ఇందులో భాగంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రమంత్రికి లోకేష్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. 2లో..

బాంబుల మోతకు

## ఆగిన గుండె!



బాంబు దాడుల శబ్దాలకు తెలంగాణ వ్యక్తి గుండెపోటుతో మరణించినట్లు సమాచారం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఉపాధి కోసం సుదూర దేశం వెళ్లిన తెలంగాణ వాసి... ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అకాల మరణం చెందాడు. జగిత్యాల జిల్లాకు చెందిన రవీందర్ అనే వ్యక్తి ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం 2లో..

### విమాన ప్రమాద దర్యాప్తులో

# కీలక విషయాలు


కోల్పోయారు. ఈ ప్రమాదంపై కొనసాగుతున్న దర్యాప్తులో పలు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. సుమారు 12 సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం కుడివైపు ఇంజిన్‌ను కేవలం మూడు నెలల క్రితమే ఓవర్‌హాలింగ్ సమయంలో అమర్చినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ విమానానికి చివరిసారిగా జూన్ 2023లో నిర్వహణ పనులు చేపట్టగా, తదుపరి షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 2025లో నిర్వహించాల్సి ఉంది. ఇదిలా ఉండగా, ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన బీమా వివరాలు చర్చనీయాంశంగా మారాయి. ఈట ప్రమాదం కారణంగా దేశ చరిత్రలోనే అతిపెద్ద విమాన బీమా క్లెయిమ్ నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రమాదానికి గురైన ఈ బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానానికి సంబంధించి ఎయిర్ ఇండియా సంస్థ బీమా కవరేజీని ఇంజిన్ మార్పిడికి ముందే రూ.750 కోట్ల నుంచి రూ.850 కోట్లకు పెంచింది. కాగా, ఈ ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వ రంగ నాన్-లైఫ్ ఇన్స్యూరెన్స్ దిగ్గజం జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జీఐసీ) మొత్తం క్లెయిమ్‌లు సుమారు 475 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ.4,091 కోట్లు)గా అంచనా వేసింది. ఇది మన దేశంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక విమాన బీమా క్లెయిమ్‌గా రికార్డు సృష్టించే అవకాశం ఉంది. ఈ భారీ మొత్తంలో విమానం నష్టానికి గాను 125 మిలియన్ డాలర్లు కాగా, ప్రయాణికుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, థర్డ్ పార్టీ నష్టాలు, ఇతర వ్యక్తులకు జరిగిన నష్టాలు, ట్రావెల్ పాలసీల కింద మరో 350 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని జనరల్ ఇన్స్యూరెన్స్ సీఎండీ రామస్వామి నారాయణన్ వెల్లడించారు. ప్రమాదం కారణంగా ఎయిర్ ఇండియా చెల్లించాల్సిన పరిహారం, నష్టాల చెల్లింపులు వంటివి కూడా కలిసి విమానం అసలు ఖరీదు కంటే దాదాపు రెండున్నర రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.

# మీకు అంత సీన్ లేదు

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంది." ప్రధాని అన్నారు. వాస్తవానికి ఈ విషయాన్ని మోదీ నేరుగా ట్రంప్‌కే చెప్పాల్సి ఉంది. కానీ కెనడాలో ఇద్దరు నేతల సమావేశం జరగలేదు. కానీ ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ట్రంప్- హుటాహుటిన అమెరికాకు బయల్దేరారు. మోదీని కలుసుకోలేకపోయిన ట్రంప్, ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి వివరించారు. కెనడాలో సమ్మిట్‌లో పాల్గొని ప్రధాని మోదీ క్రొయేషియా వెళ్లారు. దానికి ముందు తిరుగు ప్రయాణంలో అమెరికా వస్తారా అని ట్రంప్ ప్రధాని మోదీని అడిగారు. ప్రస్తుత షెడ్యూల్ కారణంగా అది కుదరదని మోదీ, ట్రంప్‌తో అన్నారు. అయితే త్వరలో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపైనా కూడా చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ నేరుగా మాట్లాడుకోవాలని మోదీ అభిప్రాయపడ్డారు.

# బాంబుల మోతకు ఆగిన గుండె!





రవీందర్ ఇజ్రాయెల్ వెళ్లాడు. పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న భీకర బాంబు దాడుల శబ్దాలకు రవీందర్ తీవ్ర ఆందోళనకు గురైన అతడు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఇక, ఈ వార్త విన్నప్పటి నుంచి ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి కుటుంబాన్ని పోషించుకోవడానికి వెళ్లిన వ్యక్తి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారిని తీవ్రంగా కలచివేసింది.

యుద్ధ పరిస్థితుల కారణంగా ఇజ్రాయెల్‌కు విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో రవీందర్ మృతదేహాన్ని స్వదేశానికి ఎలా తీసుకురావాలనే విషయంపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం చొరవ తీసుకుని తన భర్త మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించాలని రవీందర్ భార్య కన్నీటిపర్యంతమవుతూ వేడుకుంటున్నారు. అంతేకాకుండా తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కూడా ఆమె ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. విదేశాల్లో ఉన్న తమ వారి భద్రత గురించి తోటి వలస కార్మికుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి రవీందర్ కుటుంబానికి అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

# ఇజ్రాయెల్ ఆర్థిక వ్యవస్థపై ఇరాన్ దాడుల దెబ్బ

మొదటి పేజీ తరువాయి

నేందుకు ఇజ్రాయెల్ రాత్రికి రాత్రే భారీగా నిధులు వెచ్చిస్తోంది. ఈ గగనతల రక్షణ వ్యవస్థ నిర్వహణకే ప్రతి రాత్రి సుమారు 285 మిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 2,400 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటు న్నాయి. ఇజ్రాయెల్ నిఘా వర్గాల అంచనాలను ఉటంకిస్తూ అమెరికా అధికారులు ఈ వివరాలను వెల్లడించినట్లు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' తెలిపింది. గతవారం ఇరాన్ అణుకేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. ఇప్పటివరకు సుమారు 400 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు టెహ్రాన్ ప్రకటించింది. ఈ క్షిపణులను ఎదుర్కోవడానికి ఇజ్రాయెల్ తన 'యారో సిస్టమ్', 'డేవిడ్స్ స్లింగ్' వంటి అత్యాధునిక రక్షణ వ్యవస్థలతో పాటు అమెరికా సరఫరా చేసిన 'పాట్రియాట్స్', 'థాడ్' బ్యాటరీలను కూడా మోహరించింది. అయినప్పటికీ, ఇరాన్ క్షిపణులు కొన్ని కీలక ప్రాంతాలపై పడుతుండటంతో ఇజ్రాయెల్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ రక్షణ వ్యవస్థల నిర్వహణ ఖర్చు ఇప్పుడు ఇజ్రాయెల్‌కు పెను భారంగా మారింది. ఒక్కో 'యారో సిస్టమ్' ఇంటర్‌సెప్టర్ విలువ సుమారు 3 మిలియన్ డాలర్లు ఉంటుందని, వీటిని ప్రయోగించి క్షిపణులను అడ్డుకుంటున్నారని 'ది మార్కర్' అనే ఇజ్రాయెల్ ఆర్థిక దినపత్రిక అంచనా వేసింది. యుద్ధం మొదలైనప్పటి



నుంచి ఇరాన్ దాదాపు ప్రతిరోజూ క్షిపణులను ప్రయోగిస్తూనే ఉంది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థ నిల్వలు ప్రమాదకరస్థాయికి పడిపోయే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# లోకేష్‌ను అభినందించిన అమిత్ షా

చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు. అనంతరం ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కాగా.. ఈరోజు ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను మర్యాదపూర్వంగా కలిశారు మంత్రి లోకేష్. సుమారు గంటపాటు వీరి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉపరాష్ట్రపతికి వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని ఉపరాష్ట్రపతిని మంత్రి లోకేష్ కోరారు. మంత్రితో పాటు ఉపరాష్ట్రపతిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్, బైరెడ్డి శబరి కలిశారు. ఢిల్లీ పర్యటలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను మంత్రి లోకేష్ కలుస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో భేటీ అయిన మంత్రి.. ఈరోజు సాయంత్రం సాయంత్రం 4:30 గంటలకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అవుతారు. అలాగే సాయంత్రం 5:30 గంటలకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రులతో మంత్రి లోకేష్ చర్చించనున్నారు.



# ఇక నేనే రంగంలోకి దిగుతా

విషయాలు ఎన్నో జరుగుతున్నాయి. మరోసారి ఇలాంటివి జరగకుండా ఉండాలంటే అసెంబ్లీలో బిల్లు పెట్టాలి. ప్రభుత్వం సరైన చర్య తీసుకోకపోతే నేనే రంగంలోకి దిగుతా" అని పాల్ ప్రకటించారు. అప్పులిచ్చి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల తరహాలో ఇక్కడ కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. "అప్పులిచ్చి మహిళలను కొట్టి, వారి ఆడపిల్లలను ఎత్తుకెళ్లి అప్పులు వసూలు చేసుకుంటున్నారు. ఇది ఎంత దారుణం? అలా వసూలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి రూ. 5 లక్షల జరిమానా, 5 ఏళ్ల జైలు శిక్ష విధించాలి. అటువంటి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని సీఎం చంద్రబాబును కోరుతున్నాను" అని పాల్ తెలిపారు. ఈ సందర్భంగా కేఏ పాల్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇచ్చిన హామీలు, ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడా అమలు కాలేదని విమర్శించారు. "సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ఏడవడం చూశాం, బయట కూడా చూశాం. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయింది. సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలుపరిచారు?" అని ఆయన నిలదీశారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వం రూ. 5 లక్షల కోట్ల అప్పులు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం మరో రూ. 5 లక్షల కోట్లు అప్పు చేసిందని, అయినా సూపర్ సిక్స్ అమలుపరిచామని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కావాలని పాల్ అన్నారు. ప్రత్యేక హోదా వల్ల ఏడాదికి 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని... రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. రైతులకు, మహిళలకు మంచి జరుగుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి



ఒక లక్ష 50 వేల కోట్లు ఇస్తేనే సూపర్ సిక్స్ అమలు చేయగలమని అన్నారు. జగన్ కు ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని... రాష్ట్రంలో ప్రతిపక్షం తానేనని... అందుకే ప్రజల గొంతుగా ప్రశ్నిస్తానని చెప్పారు.

# ఒక్క ఫోన్ కాల్‌తో అంతా పాయే

మొదటి పేజీ తరువాయి

ఉచ్చులో పడి వారి చెప్పినట్లుగా చేస్తూ వారికి తెలియకుండానే వారి ఖాతా నుండి డబ్బులు వారికి పంపేశారు ఎంతకీ డబ్బులు పడకపోగా ఉన్న డబ్బులు పోగా మోసపో యినట్లు గుర్తించి పోలీసులు ఆశ్రయించారు. దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. సైబర్ నరాల్లో చాలావరకు మోసాలు జరగడమే తప్ప డబ్బులు తిరిగి రావడం చాలా కష్టతరమవుతుందని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చ రికలు జారీ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల సమయంలో సైబర్ నెరగాళ్లు వాటిని అడ్డుగా పెట్టుకుని ప్రజల అవసరాన్ని క్యాష్ చేసుకునే పనిలో పడ్డారని కాబట్టి వాటి పట్ల కాల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలంటు న్నారు. ప్రజలు చాలా అప్రమత్తంగా అనవసరంగా తెలియని వ్యక్తులకు ఫోన్ స్క్రీన్ షేరింగ్ చేయడం గాని, బ్యాంక్ వివరాలను గాని, ఓ.టి.పి.లను గాని చెప్పరాదని, వివిధ పథకాలకు డబ్బులు పడేలాగా చేస్తామని చెప్పి మీ అవసరాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ళు నేరాలు చేస్తారని ప్రజలు ఇటువంటి నేరాలపై అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు.



# రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల

మన గళం, అమరావతి : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో



వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ద్విచక్ర వాహనాలు దొంగిలించిన దొంగల అరెస్ట్



మన గళం,కర్నూలు క్రైం : రూ.35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు దొంగిలించిన నిందితున్ని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో నిందితుని వివరాలను జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

ముద్దాయి వివరాలు:- మందల వెంకటేశు, వయస్సు: 20 సంవత్సరాలు, తండ్రి: మద్దెలయ్య, పెదగ్రామం, గీతానంద్ మండలం, కర్నూలు జిల్లా. జిల్లా ఎస్పి. సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు, మైనసూర్ ఎస్డిపిఓ ఆధ్వర్యంలో గీతానంద్ సి.ఐ.ఓ. విజయ్ కుమార్, బృందం ద్వారా గీతానంద్ కేసులని ముగించి బుధవారం ఉదయం 6 గంటల కు రాబడిన సమాచారం, గీతానంద్ గ్రామం,పెదగ్రామం గీతానంద్ లోని ఒక నిందితున్ని గుర్తించి విచారణ చేసి అతని వద్ద నుండి దొంగిలించిన ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుని నేపథ్యం: : నిందితుడు చిన్న వయసు నుంచే చదువు మానేసి తిరగడం ప్రారంభించాడు. ఇటీవల మద్యం, ఆడవారితో తిరగడం అలవాటు అవ్వడంతో ఖాళీ పనులు చేయకుండానే ఆదాయం కొరకు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు అలవాటు పడ్డాడు. మారుమూల ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని సులువుగా దొంగిలించేవాడు. విపరీతంగా డబ్బు సంపాదించాలని ద్విచక్ర వాహనాల దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఇతను కర్నూలు, అనంతపురం, చిత్తూరు, వైయస్ఆర్ కడప జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 30 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. ఈ నిందితునిని పట్టుకోవడం ద్వారా గతంలో నమోదు అయిన అన్ని కేసులను పోలీసులు పరిష్కరించారు.

అభినందన. : ద్విచక్ర వాహనాలు దొంగలను అరెస్టు చేయడంలో కృషి చేసిన గీతానంద్ సిఐ ఓ. విజయ్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ నం. 2222, కె.ప్రకాష్, కె.ఆనంద్, ఎల్.రామచంద్ర, బి.శ్రీనివాసులు, ఎస్. రాము లను జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ అభినందించి మరిన్ని నగదు బహుమతులు అందజేశారు.

## తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

**- పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రం సన్నిధిలో యోగా చేయడం అదృష్టం**
**- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

మన గళం,కర్నూలు/ఆదోని : తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేతన ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు..బుధవారం ఉదయం పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వారి సౌజన్యంతో ఆదోని సబ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగ మాసోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆదోని సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన మంత్రాలయం సన్నిధిలో యోగా చేయడం ఒక అరుదైన అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనంలో యోగా ను భాగం చేసుకోవాలన్నారు. మారుతున్న జీవన శైలిలో ఒంటరితనం, ఒత్తిడి, ఎక్కువగా ఉండటం వలన అనారోగ్యం వచ్చే అవకాశాలు ఉంటాయని వాటిని నియంత్రణ చేసేందుకు యోగా మంచి సాధనమన్నారు అందుకు గాను మనం మన జీవనశైలి లో యోగాను ఒకఅలవాటుగా చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో హ్యాపీ లివింగ్ లో భాగంగా యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యమైన జీవితాన్ని జీవించాలని కోరారు. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుభుదేంద్ర తీర్థులు స్వామి వారు మాట్లాడుతూ యోగా యావత్ మానవాళికి సంబంధించిన పక్రియ అన్నారు. ప్రతి ఒక్క జీవి ఆయుషు నియంత్రించు కోవడానికి యోగా అవసరం అవుతుందని, కొన్ని వేల వందల సంవత్సరాల క్రితం ఋషులు , మునులు ఆచరణ చేయడం ద్వారా ఆయుషును పెంచుకు న్నారన్నారు... వారి ఆచరణలను ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొని ప్రతి ఒక్క మానవాళి జీవితా ఆరోగ్య ఆయుషును పెంపొందించడం కొరకు చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. భారతదేశ సంస్కృతిని విశ్వప్రపంచానికి తీసుకెళుతున్న గొప్ప కార్యక్రమం యోగా కార్యక్రమం అన్నారు. యోగా చేయడం ద్వారా శరీరాన్ని, శ్వాసని, అవయవాలను, మనసును ఆరోగ్యవంతంగా ఉంచు




కోవచ్చునన్నారు.. ప్రజలందరూ యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాను అన్నారు.. కార్యక్రమం అనంతరం ఆయుష్ డాక్టర్స్ ప్రసాద్, మునిస్వామి, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, యోగా మాస్టర్స్ కు ఆదోని సబ్ కలెక్టర్ శాలువాతో సన్మానించారు.. కార్యక్రమంలో మంత్రాలయం మఠం మేనేజర్ శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, పర్యాటకశాఖ అధికారి విజయ, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలివ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**
**-.సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు కే ప్రభాకర్ డిమాండ్**

మన గళం,కర్నూలు రూరల్ : కర్నూలు మున్సిపల్ పరిధిలోని 36 వ వార్డు పెద్దపాడు గ్రామ సచివాలయం ముందు నిరుపేదలైన పేదలందరికీ- ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ పెద్దపాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం సిపిఎం పెద్దపాడు గ్రామ పార్టీ కార్యదర్శి గోపి అధ్యక్షతన జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు %ఖ%. ప్రభాకర్ ప్రజలదేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు, నిర్మించి ఇవ్వాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందని పేదలుగా గుర్తించిన వారందరికీ ఇంటి స్థలాలు చూపించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 9వ తేదీన జీవో నెంబర్ 30 ని విడుదల చేస్తూ విధి విధానాలను ప్రకటించింది. పట్టణ ప్రాంతాలలో నివసించే ప్రజానీకానికి అర్హులైన వారికి ఇండ్లు లేని నిరుపేద ,మధ్యతరగతి ప్రజానీకానికి ,రెండు సెంట్లు స్థలము ఇచ్చి ఐదు లక్షల రుణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించినప్పటికీ దీని గురించి ఎక్కడ కూడా ప్రచారం చేయడం లేదని విమర్శించారు దీన్నిబట్టి ప్రజల పైన కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని వివరించారు. కర్నూలు నగరంలో చాలా ప్రాంతాలలో బడుగు ,బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, వారు బాడుగలు చెల్లించలేని దుస్థితిలో ఉన్నారని, ఇంకొకవైపు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి మరి ప్రజల పైన మోయలేని, భారాలు వేస్తా ఉన్నాయని, దీనికి తోడుగా పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ,తో పాటు కరెంటు బిల్లులను విపరీతంగా పెంచేశారని ,ప్రజలు అష్ట కష్టాలతో జీవితాలను గడుపుకొని వస్తున్నారని, అటువంటి వారికి కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీ ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాల ద్వారా పేదలందరికీ నివాసయోగ్యమైన కొట్టాలు వేయించాలనిప్రయత్నించగా అధికారులు హుటాహుటిన అక్కడికి వచ్చి మీరు జాబితా ఇవ్వండి మేము మూడు నెలల్లో సమస్యలు పరిష్కరించి ఇళ్ల స్థలాల మంజూరు చేస్తామని చెప్పిన అధికారులు ఇంతవరకు ఆ ప్రస్తావన తీసుకురావడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్జీలు ఇచ్చిన వారందరికీ ఇళ్ల స్థలాలు చూపించి ఇల్లు నిర్మించుకోవడానికి లోన్లు మంజూరు చేయాలని లేకుంటే తిరిగి భూపోరాటం ద్వారా పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంచి కొట్టాలు వేయిస్తావని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు అర్హులైన వారందరికీ ప్రభుత్వం విచారించి రెండు సెట్ల స్థలముతో పాటు ,ఇళ్ల నిర్మాణం కోసం 10 లక్షల రుణ సహాయం చేయాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. పార్టీ శాఖ కార్యదర్శి గోపినాథ్, వరలక్ష్మి,యేసు రాజు, మహేష్,కృష్ణ, చిరంజీవి,రమేష్, రవి, నారాయణ, రాజ్యలక్ష్మి, మంజుల నాగమ్మ,, చంటమ్మ,సునీత,వరాలు చిట్టెమ్మ మరియు ప్రజలు పెద్ద పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## జులై 9.న జరిగే ఆటో ల బంద్ ను జయప్రదం చేయండి.

**- న్యూ సిటీ,సిఐటియు ప్రధాన కార్యదర్శిసి.హెచ్.సాయిబాబా**

మన గళం,కర్నూలు సిటి : ఈనెల 20వ తేదీన కార్మిక కర్షక భవన్ సీఐటీయూ సిఐటియు కార్యాలయంలో జరుగు ఆటో యూనియన్ నగర మహాసభలు జయప్రదం చేయాలని అలాగే జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా జరుగు ఆటోల బందును జయప్రదం చేయాలని సిఐటియు న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయి బాబా ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. మహాసభలు సమ్మె జయప్రదం కోసం ఈరోజు కార్మిక కర్షక భవన్ సిఐటియు కార్యాలయం నందు నగరంలోని సి. క్యాంపు సెంటర్ టాటా మ్యాజిక్ ఆటో స్టాండ్, సుందరయ్య జంక్షన్ ఆటో స్టాండ్, వికర్ సెక్షన్ కాలనీ ఆటో స్టాండ్ డ్రైవర్ల సమావేశం ఆ యూనియన్ అధ్యక్షులు హుస్సేన్ వల్లి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరైన సిఐటియు న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయి బాబా అధ్యక్షులు ఆర్ నరసింహులు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బి రాధాకృష్ణలు మాట్లాడుతూ. కార్మిక రైతు రవాణా రంగ చట్టాలను మార్పు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రద కోసం ఆటోల బంద్ నిర్వహించాలని వారు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు లక్షలాదిగా ఉన్న కార్మిక రవాణా రంగంపై పెను భారాలుగా మారాయని వివిధ రకాల జీవోలు న్యాయ చట్టాల వల్ల జైలు జీవితాలు లక్షలాది రూపాయలు ఫైన్లు చెల్లించవలసి వస్తుందని వారు తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి సహాయ సహకారాలు ఈ రంగాలకు వర్తించడం లేదని




పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కూడా ప్రభుత్వం కార్మికులకు ఇవ్వలేదని కార్మిక రైతు రవాణా రంగ వ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదానికే ఆటోలో బందు నిర్వహించాలని అలాగే ఈనెల ఆటో యూనియన్ సిఐటి నగర మహాసభలను కూడా జయప్రదం చేయాలని వారు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు జయప్రదం చేయాలని వారు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు అనంతరం టాటా మ్యాజిక్ ఆటో స్టాండ్ 9 మందితో కమిటీ ఏర్పడింది కమిటీ అధ్యక్షులుగా నారాయణరెడ్డి కార్యదర్శి హరి కోశాధికారిగా మధులను ఎన్నుకున్నారు. అలాగే సుందరయ్య స్టాండ్ కమిటీ అధ్యక్షులుగా బి పెద్ద కరుణ ఉపాధ్యక్షులుగా నాగరాజు ప్రధాన కార్యదర్శిగా పి చిన్న కరుణ సహాయ కార్యదర్శిగా డి శ్రీను కోశాధికారిగా హెచ్ స్వాములు, వీకర్ సెక్షన్ కాలనీ ఆటో స్టాండ్ అధ్యక్షులుగా మధుబాబు. కార్యదర్శులుగా రాజేష్, ఉపాధ్యక్షులుగా, నాగరాజు నరసింహ నాగరాజు మరియు ఆరు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర నాయకులు మాలిక్ భాష షంషేర్ పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కర్నూలు జిల్లా నాయకులకే ఇవ్వాలి

మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని కర్నూలు పార్లమెంటు నందలి కాంగ్రెస్ నాయకులకే ఇవ్వాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు ఏఐసిసి సభ్యులు యం సుధాకర్ బాబుఅధ్యక్షతన జరిగిన కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులకు మాత్రమే కర్నూలు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారికి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి విజ్ఞప్తి చేస్తున్నామని సుధాకర్ బాబు గారు తెలియజేశారు. త్వరలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులము శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారిని కలిసి కర్నూలు జిల్లా కాంగ్రెస్ సమస్యలు తెలియజేస్తామని మా జిల్లా పార్టీ సమస్యలు పరిష్కరిస్తారని సుధాకర్ బాబు గారు ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు ఎమ్మిగనూరు ఏం కాశీంవలి, పత్తికొండ బి క్రాంతి నాయుడు, ఆదోని రమేష్ యాదవ్, కోడుమూరు అనంతరత్నం మాదిగ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ వై మారుతీ రావు, కిసాన్ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, దిలీప్ ధోక,



**- కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకుల ఏకగ్రీవ తీర్మానం**

మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నూర్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎంలూరి లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, దబ్బ్యా సత్యరాజు, అబ్దుల్ హై, శ్రీనిద్ రాయల్, దేవనకొండ డాక్టర్ వెంకప్ప, రామకృష్ణారెడ్డి, సాయినాథ్, జాన్ సదానందం, ఐ ఎన్ టి యు సి ఎన్ సుంకన్న, ఆర్ ప్రతాప్, కే రవి ,తదితరులు పాల్గొన్నారు.

## జులై, 5న అన్ని కోర్టు ప్రాంగణం లలో జాతీయ లోక్ అదాలత్



మన గళం,కర్నూలు లీగల్ : బుధవారం జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి,శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ న్యాయవాదులు ,పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్, బ్యాంక్, మున్సిపల్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు మరియు మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను జులై 5 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. కోర్టు మానిటరింగ్ పోలీసు లను కోర్టులలో ఉన్న కేసులను మానిటరింగ్ చేసుకొని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ల్యాండ్ అక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు,కర్నూలు మరియు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్స్ రామకృష్ణారెడ్డి,రాముడు, న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, కర్నూలు మరియు నంద్యాల జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## నేతలకు...క్షీరాభిషేకం




మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు నగరంలోని స్థానిక 4వ వార్డు లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ లకు క్షీరాభిషేకం జరిగింది. బుధవారం నగరంలోని స్థానిక పాతబస్తీలో తల్లికి వందనం పథకం లబ్ధి పొందిన మహిళలతో వార్డు ఇంచార్జి ఊట్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంతో ఒకే ఇంట్లో ఎంత మంది పిల్లల ఉంటే అందరి చదువులకు ఉపయోగ పడుతుందన్నారు. .మంత్రి నారా లోకేష్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గా ఉంటూ మహిళలకు ఎలా గౌరవించాలి అని చిన్నప్పటినుంచి బోధించమని చెప్పటం చాలా గర్వంగా ఉందన్నారు. అలాగే మంత్రి వర్యులు టీజీ భరత్ ఇండస్ట్రీ లు రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, ఇండస్ట్రీస్ వస్తే చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బూత్ ఇంచార్జిలు నాగేశ్వరీ, సుజాతమ్మ, కమల, నాగరాజు, సయ్యద్, నరసింహ,భాస్కర్, హరి, ఇలియాస్, వార్డు మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా 12 వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ పుట్టినరోజు వేడుకలు



మన గళం,నంద్యాల : నంద్యాల 12 వార్డు కౌన్సిలర్ , టిడిపి యువ నాయకులు కండే శ్యాంసుందర్ లాల్ 58 వ పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు , మీడియా ప్రతినిధులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (17.06.2025) ఎస్. భారతీ భాగవర్, ఏలూరు వారిచే శివలీలలు పై హరికథాగానం ఏర్పాటు చేయబడినది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీకృష్ణ, కీబోర్డు సహకారాన్ని బాలస్వామి అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (18.06.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించ బడుతున్నాయి. ఈ ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 18.06.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శు ద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సమీక్షా సమావేశం





మనగళం శ్రీశైలం : భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు కార్య నిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ రోజు (18.06.2025) సాయంత్రం కార్యాలయ భవనములోని సమావేశమందిరం నందు జరిగిన ఈ సమీక్షలో అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్య నిర్వహణా ధికారివారు మాట్లాడుతూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి విభాగం కూడా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా ఇందుకు తనవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. నడవలేని వారు, దివ్యాంగుల సౌకర్యార్థం విరాళాల కేంద్రం వద్ద మరిన్ని చక్రాల కుర్చీలను అందుబాటులో ఉంచాలన్నారు. దర్శనానికై చక్రాల కుర్చీ ఏర్పాట్లను పొందాలనుకునేవారు ఆన్లైన్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఐ.టి.విభాగాన్ని ఆదేశించారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్సు నందు బేబి ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు సదుపాయాన్ని భక్తులు వినియోగించుకునే విధంగా భక్తులలో అవగాహన కలిగించాలన్నారు. క్యూకాంప్లెక్సు సిబ్బంది ఈ విషయమై తగు శ్రద్ధను కనబర్చాలన్నారు. క్యూకాంప్లెక్సులో వేచివున్న భక్తులకు కాలాతీతం కాకుండా నిరంతరం అల్పాహారం, మంచినీటిని అందిస్తుండాలన్నారు. క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్ల వద్ద తగినంత స్థాయిలో శివసేవకులను, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయములో నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాలలో విని యోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేయబడిన అత్యవసర గేట్లు ( ఎమర్జెన్సీ గేట్లు) సజావుగా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్సులోని మరియు క్యూలైన్లలోని మంచినీటి కుళాయిలు మరియు వాష్బేషన్లు అన్ని కూడా వినియోగానికి అందుబాటులో ఉండాలన్నారు. అన్ని వాటర్ పాయింట్లకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్యూకాంప్లెక్సులోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వీటిని శుభ్రపరిచేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాదాల వితరణ కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు. అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. అన్నప్రసాదవితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతం కాకుండా భక్తులకు అంద జేస్తుండాల న్నారు. ముఖ్యంగా అన్న ప్రసాదవితరణ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతి హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అన్నప్రసాదవితరణలో కూడా శివసేవకుల సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. ఈ విషయమై శివసేవలకు కూడా అవగాహన కల్పించాలన్నారు.

## నీట్ ఫలితాలలో ఆల్ ఇండియా స్థాయిలో 133 ర్యాంక్ సాధించిన కోడుమూరు విద్యార్థి మహమ్మద్ సోహెల్ ను సన్మానించిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయిలో 133వ ర్యాంకు సాధించిన మహమ్మద్ సోహెల్ ను కర్నూలు జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి రంజిత్ భాష నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్ -%చీజుజు%-2025 లో 640 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో 133వ ర్యాంకు సాధించిన విద్యార్థి మహమ్మద్ సోహెల్ ను కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం సన్మానించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మాట్లాడుతూ ఈ విద్యార్థి ఇంకా ఎన్నో పై చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదిస్తూ వారి తల్లిదండ్రులు కోడుమూరు కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న కమాల్ సాహెబ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నసీమున్నీసా ఎప్పుడు ఉత్సాహం పాఠశాల ఉపాధ్యాయుల, అధ్యాపకుల మార్గదర్శకంతో ఈ ర్యాంకు సాధించినారని తెలియజేశారు. అతని తల్లిదండ్రులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఐ ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి:



మన గళం డోన్ మండలం కామ్రేడ్నక్కి రామన్న భవన్లో మండల కార్యదర్శి నారాయణ అధ్యక్షతన జరిగినటువంటి సమావేశం లో నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుల మీదే వాసు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఎండగడుతూ అటు దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని ఎండగడుతూ అనేక పేద ప్రజల పట్ల రైతాంగం పట్ల మహిళల పట్ల ఏ విధమైనటువంటి దయాదాక్షణం లేకుండా దాడులు జరుగుతున్నాయి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేనటువంటి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేకమంది కవులు కళాకారులు రచించినటువంటి పాటలను అందరికీ బోధన చేస్తూ రానున్నటువంటి కాలంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ పాటలు నిలుస్తాయని ప్రజలకి అర్థమయ్యే రీతిలో పాటలు ప్రతి వ్యక్తికి అర్థమయ్యే రీతిలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా ఆటపాట ఉంటుందని ఆయన మాట్లాడారు అదేవిధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సనాతన ధర్మం అంటూ హిందుత్వాన్ని అడ్డం పెట్టుకొని అనేక దుర్మార్గాలకు పాల్పడుతున్నాయి దేశంలో అనేక రకాలైనటువంటి విభిన్న జాతులు ఈ దేశంలో జీవనాన్ని కొనసాగిస్తా ఉన్నాయి హిందుత్వాన్ని అడ్డం పెట్టుకుని అనేక దురాక్రమాలకు దుర్మార్గాలకు మహిళల పట్ల అసభ్యకరమైనటువంటి మాటలతో పాలన కొనసాగిస్తా ఉంది ఇటు రాష్ట్రంలో దుర్మార్గమైనటువంటి పాలన కొనసాగుతోంది ఎక్కడ చూసినా వ్యవస్థ దుర్మార్గమై కూటికి లేనటువంటి పేద కడుపులపై కోటపొడుస్తా ఉంది ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలు ఒకటి కూడా సముద్ర కాలం దాటినా ఒకటి కూడా చేయలేనటువంటి దుస్థితి కూటమి ప్రభుత్వానిది ఆయన సినిమా కళాకారుడు పవన్ కళ్యాణ్ గారు ఆయన వాగ్దానాలున్నప్పుడు ఏదో చేస్తాడు అనుకున్న . ఏమి చేయలేనటువంటి పవన్ కళ్యాణ్ గారు కూడా ఈ విషయంలో జీరోనే ఎందుకంటే అందరికంటే మిన్నంగా ప్రేమించేటువంటి పేద ప్రజలు ఈరోజు చేస్తావ్ అనుకున్నారు జనాలు కానీ ఏం చేసింది లేదు నీ ఊగడం తప్ప పూనకం తప్ప అందుకే కౌలు కళాకారులని కోలాటం చెక్కభజన మరియు వీధి కళాకారులని బుర్రకథ కళాకారులని అందరిని కూడా పోవు చేసి రానున్నటువంటి రోజుల్లో కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున మా ఆటపాటల ద్వారా ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరిస్తున్నాం 20 21 తేదీల్లో జరిగే ఎటువంటి ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయవలసిందిగా జిల్లా నలుమూలనటువంటి కళాకారులు అందరు కూడా పిలుపునివ్వడం జరిగింది పెద్ద ఎత్తున కౌలు కళాకారులు వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం . ఈ సమావేశంలో కళాకారులు చేయనా చారి మరియు నాగరాజు మధు కోయిలకొండ నాగరాజు మరియు లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ధరలు భారీగా పతనం.. తులం ధర ఎంత తగ్గిందో తెలుసా..?

మనగళం న్యూయార్క్ నుండి న్యూఢిల్లీ వరకు బంగారం ధరలో భారీ తగ్గుదల కనిపించింది. ఢిల్లీలో బంగారం ధర రూ.1200 తగ్గగా, మరోవైపు, న్యూయార్క్లో బంగారం ధర 12 డాలర్లకు పైగా తగ్గింది. పరుగులు పెడుతున్న బంగారం ధరలు కాస్త ఉపశమనం కలిగించాయి. ఇటీవల లక్షరూపాయలు దాటిన బంగారం ధరలు.. తర్వాత 95 వేల వరకు దిగి వచ్చాయి. అయితే గత రెండు రోజుల నుంచి తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. ఏకంగా లక్షా 2వేలకుపైగా ఎగబాకింది. ఇక వెండి ధర కూడా అంతే.. కిలో వెండి ధర లక్షా 10 వేలకుపైగా వెళ్లింది. అయితే తాజాగా జూన్ 17వ తేదీన రాత్రి 7 గంటల సమయానికి తులం బంగారం ధరపై భారీగా దిగి వచ్చింది. పెరుగుతున్న బంగారం ఒక్కసారిగా దిగి వచ్చింది. అయితే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై 1140 రూపాయలు తగ్గి లక్షా 370 రూపాయల వద్ద ఉంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై 1050 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,000 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే ఇది ఉపశమనం కలిగించే అంశం కాకపోయినా పెరుగుతున్న ధరలకు కొంత మేలనే చెప్పాలి. ఇంత తగ్గుముఖం పట్టినా సామాన్యుడు మాత్రం కొనలేని పరిస్థితి ఉంది. ఎంత తగ్గినా ప్రస్తుతం బంగారం కొనాలంటే లక్ష రూపాయలు పెట్టుకోవాల్సిందే. అయితే న్యూయార్క్ నుండి న్యూఢిల్లీ వరకు బంగారం ధరలో భారీ తగ్గుదల కనిపించింది. ఢిల్లీలో బంగారం ధర రూ.1200 తగ్గగా, మరోవైపు, న్యూయార్క్లో బంగారం ధర 12 డాలర్లకు పైగా తగ్గింది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే ప్రపంచంలోనే అతిపెద్ద భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత మధ్య బంగారం ధర ఎందుకు తగ్గింది? ఒక పెద్ద సంక్షోభం ముగిసే సంకేతాలు ఏమైనా ఉన్నాయా? ఇజ్రాయెల్తో కాల్పుల విరమణలో భాగంగా ఇరాన్ దౌత్యపరమైన ప్రయత్నాలు చేస్తోందనే భావన వ్యాపారులలో వేగంగా వ్యాపిస్తోంది. మరోవైపు, వెండి ధరలు పెరిగాయి. ఢిల్లీలో వెండి ధర స్వల్పంగా పెరిగింది. మరోవైపు, ఫ్యూచర్స్ మార్కెట్లో వెండి ధర రికార్డు స్థాయికి చేరుకుంది. న్యూయార్క్లో వెండి ధరల్లో కూడా పెరుగుదల ఉంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం బంగారం ధర 10 గ్రాములకు రూ.1,200 తగ్గి రూ.1,00,170కి చేరుకుంది. మునుపటి ట్రేడింగ్ సెషన్లో, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.1,01,370 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.1,100 తగ్గి రూ.99,450కి చేరుకుంది (అన్ని పన్నులతో సహా). 10 గ్రాములకు రూ.1,00,550 వద్ద ముగిసింది. అయితే, మంగళవారం, వెండి ధర రూ.100 పెరిగి కిలోకు రూ.1,07,200కి చేరుకుంది (అన్ని పన్నులతో సహా). మునుపటి ట్రేడింగ్ సెషన్లో, వెండి కిలోకు రూ.1,07,100 వద్ద ముగిసింది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

2.

న్యాయవ్యవస్థపై సడలుతున్న నమ్మకం

గత మార్చి నెలలో ఢిల్లీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టివి ఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాక శీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయ వ్యవస్థ విశ్వసనీయతపై నీలి నీడలు కమ్ముకున్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తి చేయడం ద్వారా న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది. దాని కోసం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుబాటులో ఉన్న అన్ని అస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది. జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీం కోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీం కోర్టుయే చొరవ తీసుకుని ఇన్ హౌస్ కమిటీ (%ఙ్రశీబంవ ఝశీఎఎఱవవ%)ని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు జస్టిస్ వర్మను ఢిల్లీ నుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్‌కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్ కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతమవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానం అనేది రాజ్యాంగంలో ప్రవేశపెట్టబడింది. ఈ అభిశంసన అనేది హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్ ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ చైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది.

ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడింట రెండోవంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీ కాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పు పడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీం కోర్టు నియమించిన ఇన్ హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి. 1991లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వి రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్‌సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెసు గైర్హాజరు కావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తికాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011లో కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడింది. లోక్‌సభలో ఓటింగ్‌కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆ వివాదం అంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపిలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది. 2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ చైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు. ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు గుసగుసలాడుకుంటున్నారు. రాజ్యాంగపరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయమూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయకపోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడం వల్ల పారదర్శకత లోపిస్తున్నదని, జవాబుదారీతనం అడుగంటుతుండడమేకాక 'అంకుల్ జడ్జ్ సిండ్రోమ్' వల్ల తమ అనుయాయులకే పెద్దపీట వేసే అవకాశం ఉన్నదని న్యాయ కోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్ తరహాలో సరికొత్త కమిషన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు. మొత్తం మీద పూర్తిస్థాయిలో వ్యవస్థను ప్రక్షాళన చేసి సగటు భారతీయునిలో రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా అడుగులు పడతాయని ఆశిద్దాం!

# యోగాతో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది

**– జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోవచ్చు – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మన గళం,అహోబిలం/నంద్యాల : ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం అహోబిలం పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన 2025 యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలు ఆచరించి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. మన దేశంలో పుట్టిన యోగాను175 దేశాల్లో అవలంబిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు మరింత ప్రాచుర్యం వచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజులపాటు యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహలు, అహోబిలంలలో నిర్వహించడం జరిగిందన్నారు. గురువారం రోజు పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో కూడా యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని టేక్కే మార్కెట్ యార్డులో 5200 మంది ప్రభుత్వ ఉద్యోగులందరిచే థిమాటిక్ యోగాను కూడా విజయవంతంగా పూర్తి చేసామన్నారు. లిఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకుంటున్న నేపథ్యంలో...జిల్లాలో 7.60 లక్షల మంది యోగా దినోత్సవంలో పాల్గొనడానికి యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన వ్యక్తులు గ్రామ, వార్డు సచివాలయ, మండల, జిల్లా స్థాయిల్లో గుర్తించిన 5 వేల ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 5 వేల మంది యోగ శిక్షకులను తయారుచేసి వారి ద్వారా యోగాసనాలు నేర్పించడం జరుగుతోందన్నారు. మానవ దైనందిన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాటిని పూర్తి స్థాయిలో అధిగమించేందుకు యోగ ద్వారానే సాధ్యమై మాససిక ధైర్యం సమకూరే అవకాశం ఉంటుందన్నారు. యోగా పోటీలకు సంబంధించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పూర్తి చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించిన బనగానపల్లె టీం వారు చేసిన యోగ స్కిట్ కు బహుమతి రావడంతో పాటు యోగ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోకు ప్రథమ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున యోగ శిక్షణ ఇచ్చిన పతంజలి, రామకృష్ణ మిషన్, నేచర్ గురువులు చక్కగా యోగాలో శిక్షణ ఇచ్చిన యోగ గురువులకు, కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకున్న వ్యక్తులందరూ ఈ నెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని జెసి సూచించారు. అహోబిలంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థాన సిబ్బందికి అధికారులకు జెసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు యోగా చైతన్యమండలి గురువు దామోదర్ కుమార్ రెడ్డి, వారి బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం సీఈఓ సౌందర్య రాజన్, ఆలయ ప్రధాన పూజారి రమేష్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ




**– 964 మంది చిన్న, సన్న కార రైతులకు రూ.1.99 కోట్లు రాయితీ విడుదల**

**– రైతులు పండించిన పంటకు ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "వ్యవసాయ యాంత్రీకరణ సబ్–మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో అర్హులైన 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసామన్నారు. సాగు నీటి లభ్యత, నల్లరేగడి భూములు జిల్లాలో అధికంగా ఉన్నాయని రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలన్నారు. అధికంగా నీటిని వాడటం, మోతాదుకు మించి పురుగుల మందులు వాడకం ద్వారా భూమిలో ఉన్న పోషకాలు నశించి నిస్సారవంతమై దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రైతులు సేంద్రీయ పద్ధతులు, పంట మార్పిడి, మిశ్రమ పంటలను వేసుకోవాలని సూచించారు. తద్వారా భూమిలో సూక్ష్మ పోషకాలు తిరిగి సమకూరి పంట దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ డ్రోన్స్ వినియోగించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో బిపిటి నంద్యాల సన్న వరి రకం పండిస్తున్న సందర్భంగా రైతులు తొందరపడి విక్రయించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకునేలా చూడాలన్నారు. అందుకు మార్కెటింగ్ శాఖ వారి సహకారంతో 145 గోడౌన్లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి అవసరమైన రహదారి, మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గిడ్డంగులలో పండించిన పంటలను నిల్వ చేసుకోవడం ద్వారా రానున్న రోజుల్లో మంచి ధర రావడం జరుగుతుందన్నారు. రైతులు అందరూ ఒకే పంట వేయకుండా వాతావరణ పరిస్థితులకు అణుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో నంద్యాల రకం యాపిల్ పండు కూడా మార్కెట్లోకి వచ్చే అవకాశం వుందన్నారు. జపాన్ దేశంలో పండించే మియా జాకీ అనే మామిడి పండు అక్కడి వాతావరణ పరిస్థితులకు చెట్టుకు ఆరు పండ్లు కాస్తే, అదే చెట్టును జిల్లాలో వేయగా ఇక్కడి వాతావరణ పరిస్థితులకు వంద పండ్లు కాయడం జరుగుతోందన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు, మెలకువలను రైతులు పాటిస్తూ పండించిన పంటకు వారే ధరను నిర్ణయించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్స్, గోడౌన్లు నాబార్డు, హార్టికల్చర్ వారి సహకారంతో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు యంత్ర పరికరాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పటికీ మోతాదుకు మించి వినియోగించకుండా చూడాలన్నారు. కల్తీ, నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాలో లక్ష మంది కౌలు రైతులు ఉన్నారని, ఈ ఏడాది 30 వేల మంది రైతులకు సీసీ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌలుదారులకు ఇచ్చే సిసిఆర్సి కార్డులు 11 నెలలు చెల్లుబాటులో ఉంటుందన్నారు. కౌలు రైతులందరికీ పండించిన పంట ఆధారంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించామన్నారు. ఈ సంవత్సరం అదనంగా 20 శాతం రుణాలు మంజూరు చేసేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుండి నివేదిక రావడం జరిగిందన్నారు. అందుకు రైతులు విపత్కార పరిస్థితులు వచ్చిన కాపాడుకోవడంతో పాటు ఏ పంట వేయాలి అనే విషయాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అదేవిధంగా రైతు కుటుంబాల సంక్షేమానికి సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం వైపు అందజేయడంతో పాటు రైతుల సమస్యలను రాష్ట్రానికి వివరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం 964 మంది చిన్న, సన్న కార రైతులకు వ్యవసాయ పరికరాల రాయితీ రూ.1.99 లక్షలు విడుదలకు సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు. అదే విధంగా పిజిఆర్ఎస్ హాల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు, సాంకేతికత పరంగా అవసరమైన సహాయ సహకారాల గురించి రైతులు వ్యవసాయ అధికారులను వివరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్



మన గళం,నంద్యాల : నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 20 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత రెండు రోజులతో పాటు ఈరోజుతో కలుపుకొని దాదాపు నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 37 లక్షల 50 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనకు లైన్ క్లియర్

**– 175 నుంచి 225 గా పెంపునకు మార్గం సుగమం**

మన గళం,అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ సోమవారం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జనగణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్వి భజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. రాజ్యాంగంలోని 170వ అధికర ణలోని సెక్షన్–15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్ర ప్రదేశ్లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టా లని విభజన చట్టం–2014లో సెక్షన్–26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది.

## బదిలీపై వెళ్లిన పశు వైద్యశాల డాక్టర్లకు ఘనంగా సన్మానం



మన గళం డోన్ ప్రాంతీయ పశు పశు వైద్యశాల డోన్ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో బదిలీలో వెళ్లిన డాక్టర్ హుస్సేన్ బాషా యు.కొత్తపల్లి నుండి గొర్రెల శిక్షణ కేంద్రం హుసేనాపురం కు మరియు డాక్టర్ హరీష్ కొచ్చేరువు నుండి నాగసముద్రం అనంతపురం జిల్లా మరియు అటెండర్ షేక్షావలి లకి ఘనంగా సత్కరించారు. అలాగే వారి స్థానంలో యు.కొత్తపల్లికి డాక్టర్ పద్మావతి దేవి మరియు కొ చేరువుకు డాక్టర్ గౌసియా బేగం వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ మహమ్మద్ రఫీ, నాగలక్ష్మి దేవి, విఏ ఈశ్వర్ నాయక్ మరియు పశుసంవర్ధక సహాయకులు రామాంజనేయులు, నవ్య, లక్ష్మీ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**– రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన**
**–. పిల్లల చదువుకు హామీ**
**– అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సిఎం భరోసా**



మన గళం,అమరావతి : చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని....ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.

## ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ వెంట ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బిజీ, బిజీ



మన గళం న్యూస్ నెట్ వర్క్ : ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ భారత ఉపరాష్ట్రపతి జగదీఫ్ దంఖర్, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఆహార శుద్ధి, పరిశ్రమలశాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ , కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రదాన్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లను కలిశారు. మంత్రి నారా లోకేష్ వెంట కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, లోకసభ టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయులుతో పాటు టీడీపీ ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, తదితర టీడీపీ ఎంపీలు, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఉన్నారు. ఈ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో టీడీపీ కేంద్ర మంత్రులు, టీడీపీ ఎంపీ లతో బిజీ బిజీగా పర్యటన చేసి ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విడుదలకు సహకరించాలని కేంద్ర మంత్రులను కోరుతూ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏడాది పాలన విజయాలు, అమరావతి పనుల పురోగతిని, యువగళం పాదయాత్ర అనుభవాల పుస్తకంను మంత్రి నారా లోకేష్ ఉపరాష్ట్రపతికి అందించి వివరించినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## ఐ.ఎఫ్.టి.యు సమావేశం




మన గళం,ఎమ్మిగనూరు : ఎమ్మినూరు పట్టణంలో ఐ ఎఫ్ టు యు కార్యాలయంలో కార్యకర్త సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఐ ఎఫ్ టు యు రాష్ట్ర కార్యదర్శి కే నర్సన్న ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల 50 రోజుల నుంచి ధర్నా చేయడం జరిగింది వాళ్ల సమస్యలు పట్టించుకోకుండా యోగ ఆంధ్ర కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు మున్సిపల్ కార్మిక సమస్యలు వాళ్ల న్యాయమైన కోరికలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు కూటమి ప్రభుత్వం చంద్రబాబు మున్సిపల్ కార్మిక శాఖ మంత్రి ఈ కార్మికులు కనబడకుండా పోయినారా వాళ్ళ సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఔటర్ హౌస్ స్టోరీ కార్మికులకు అంగనవాడి హెల్పర్లకో తల్లివందనం డబ్బులు వేయకుండా ఆ కార్మికులను మోసం చేశారు వాలంటరీ లో బియ్యం డ్రైవర్ లో వాళ్లకి పనులు లేకుండా చేశారు కాబట్టి ధర్నా చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలో పరిష్కరించకుండా యోగ ఆంధ్ర ప్రదేశ్ ఎక్కువైపోయింది దీనిపైనవెంటనే కూటమి ప్రభుత్వం ఈ కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం లేనిచో కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు బి ఏసేపు ఐ ఎఫ్ టు యు నాయకులు కే అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మగౌరవాన్ని కాలరాసిన కూటమి ప్రభుత్వం


**– రైతు భరోసా కేంద్రాల నిర్వీర్యత, కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శ**



మన గళం,నందవరం : నందవరం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి నివాసంలో బుధవారంర మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శివిరూపాక్షి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర రైతాంగానికి గుండె చప్పుడిలా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు.. వారు మాట్లాడుతూ, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో రైతులను కిందస్త స్థాయిలో ఆదుకునేందుకు విశేష కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా 10,641 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు ఎరువులు, విత్తనాలు, రైతు రిజిస్టర్ల ఆధారంగా అవసరమైన సేవలు, నిపుణుల సలహాలు, మార్కెట్ ధరల సమాచారం వంటి అన్ని వ్యవసాయ సంబంధిత సేవలను తమ గ్రామాల్లోనే అందించేలా ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు తొలిసారిగా సురక్షితమైన వ్యవసాయ వాతావరణం కల్పించామని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆ రైతు భరోసా కేంద్రాలను సగానికి పైగా నిర్వీర్యం చేసి, సేవల సరఫరా నిలిపివేసిన దుస్థితిని విరూపాక్షి రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. "గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్న సేవల్ని మళ్లీ మండల కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేసిన తీరు దారుణం. ఇది రైతుల గౌరవాన్ని దెబ్బతీయడమే కాదు, వారి భవిష్యత్‌ను అంధకారంలో నెట్టే చర్య," అని వ్యాఖ్యానించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత విషమంగా మారిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సుమారు 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు వారికి గుర్తింపు కార్డులు జారీ చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. "గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతుల హక్కులను గుర్తించి, వారికీ డిజిటల్ విధానంలో గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియను నిలిపివేసి, కౌలు రైతులను అధికారికంగా అనర్హులుగా మార్చేస్తోంది. ఇది వ్యవసాయ వ్యవస్థను దెబ్బతీసే నిర్ణయంగా మారుతోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, కౌలు రైతులకు నష్టపరిహారం, రైతుబంధు తరహాలో భరోసా నిధులు, రుణ మాఫీ వంటి అంశాల్లో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, రాయితీ ధరలకు విత్తనాలు, ఎరువులు అందజేయాలని, రైతు భరోసా కేంద్రాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.. అంతేకాక, 2024 ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీలన్నీ మరిచిపోయిన ఈ ప్రభుత్వం, ఏడాదిలోపు రైతు సంక్షేమంపై ఏ చారిత్రాత్మక నిర్ణయమూ తీసుకోలేదని మండిపడ్డారు. "కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతుల మేలు కొరకు ఒక్క కొత్త పథకం ప్రకటించకుండా, గత హయాంలో ఏర్పాటైన వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పని అయిందంటే, ఇది ప్రజాస్వామ్యానికి చేటు, రైతుల జీవితాలకు ముప్పు" అని విరూపాక్షి రెడ్డి స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పునర్వైభవం రావాలంటే, రైతు జీవనోపాధి బలపడాలంటే, మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు రావాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ క్షణమైనా రైతు పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి,,నందవరం మండల జెట్పిటీసీ నిఖిల్ చక్రవర్తి,నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు చాంద్ భాష,మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కె.ఆర్.రామకోటేశ్వర్ రెడ్డి,,ఈశ్వర్ రెడ్డి,వెంకట్రామి రెడ్డి,గురుజాల జాన్,పల్లె శంకర్ రెడ్డి, శివన్న, నరసరాజు, కోతి ఈరన్న,సుధాకర్, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం అమలుతో వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదు

**– కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం**
**– కూటమి ప్రభుత్వం 67లక్షల బిడ్డలకు ఇచ్చింది**
**– 2029 ఎన్నికల్లో జగన్ కు జీరో సీట్లు**
**– ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి**



మన గళం,ఎమ్మిగనూరు : – ఉనికి కోసం ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్ కు 2029 ఎన్నికల్లో జగన్ కు ఒక్క సీటు కూడా రాదని, తల్లికి వందనం అమలుతో వైసిపి నేతులకు నిద్ర పట్టడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ గారితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలభిషకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అమ్మ ఒడి కేవలం ఒక బిడ్డకు ఇస్తే, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్న అంతమంది బిడ్డలకు రాష్ట్రంలో దాదాపు 67 లక్షల మంది తల్లుల ఖాతాలో రూ.13 వేల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నేతులకు నిద్ర పట్టడం లేదన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో ముందుకు పోతుంటే, వైసిపి కేవలం తప్పుడు ప్రచారం చేసుకుని ఉనికి కాపాడుకుంటుందన్నారు. గతంలో వైసిపి అమ్మ ఒడి రూ 13 వేలు వేసిన సమయంలో 2 వేలు ఎవరి జేబులో పోయాయని ప్రశ్నించారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 15వేలలో 2 వేల రూపాయలు కేటాయిస్తే దాన్ని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసీపీ చెడు ప్రచారం చేస్తున్న దాన్ని కూటమి నాయకులు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు పాల్గొన్నారు.

## చైతన్య విద్యాసంస్థల్లో అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాములు పేరుతో వేలకు వేలు వసూలు




మన గళం కోదుమూరు: శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాములు పేరుతో వేలకు వేలు విద్యార్థుల దగ్గర నుంచి దోచుకుంటున్నారని %ూ౹ఖీ% నాయకత్వం స్థానిక బందర్ రోడ్డు లో ఉన్న శ్రీ చైతన్య ఇందిరా టవర్స్ నందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే కళాశాల యాజమాన్యానికి లేనటువంటి బాధ పోలీస్ వ్యవస్థ అతోత్సాహంతో ఏఐఎస్ఎఫ్ నాయకత్వంపై ప్రత్యక్షంగా దాడి చేసి నాయకులకు గాయాలయి రక్తం చిందిస్తున్నా సరే ఎటువంటి ఫస్ట్ ఎయిడ్ కూడా చేయకుండా మాచవరం పిఎస్ కి తరలించడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుజ్జుల వలరాజు , బందెల నాసర్జి , సహాయ కార్యదర్శులు ఫణీంద్ర ,షాబిర్ భాష, షేక్ మస్తాన్ కార్యవర్గ సభ్యులు సాధిక్ బాబు ,కార్తీక్, సమితి సభ్యులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

# సపోటా జ్యూస్‌తో అలాంటి సమస్యలకు చెక్..!


మనగళం ఎక్కువ మంది తరచూ జ్యూసులు తాగుతూ ఉంటారు.. మరి కొంత మంది సోడాలు, కొబ్బరి బోండాలు, చెరుకు రసం వంటివి కూడా తాగుతూ ఉంటారు. అయితే సపోటా జ్యూస్ ని కూడా తాగే వారు చాలా తక్కువ మందే ఉంటారు.వీటిని జ్యూస్గా షుగర్ పేషెంట్లు చేసుకొని మాత్రం తాగకూడదట. ఎందుకంటే దీని వల్ల షుగర్ లెవెల్స్ మరింత ఎక్కువ అవుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు. వీటితో పాటు డైట్ లో ఉన్నవారు మాత్రం అసలు వీటిని ముట్టుకోకపోవడమే మంచిదట. మరి సపోటా జ్యూస్ ని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి చూద్దాం.సపోటా జ్యూస్ లో ఎక్కువగా ఫైబర్ ఉండడం వల్ల జీర్ణవ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్యను కూడా మనం నివారించుకోవచ్చు.సపోటా జ్యూస్ తాగడం వల్ల ఇందులో ఉండే పొటాషియం గుండె కండరాల పనితీరును కూడా మెరుగుపరడానికి ఉపయోగపడుతుంది. అలాగే రక్తపోటును కూడా నియంత్రించడానికి సహాయపడుతుంది. సపోటా జ్యూస్ తరచూ తాగడం వల్ల ఇందులో ఉండే క్యాల్షియం ఎముకలను బలోపేతంగా చేయడానికి ఉపయోగపడుతుంది. విటమిన్ ఏ సపోటాలో ఉండడం వల్ల కంటి సమస్యలను కూడా దూరం చేస్తుందట. అలాగే జలుబు ఫ్లూ వంటి వాటిని కూడా దరికి చేరనివ్వకుండా పోరాడేటువంటి శక్తి ఇస్తుంది.జుట్టు రాలిపోతున్న సమస్యతో ఇబ్బంది పడేవారు వారానికి ఒక్కసారైనా సపోటా జ్యూస్ తాగడం వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. సపోటా జ్యూస్ ని తాగడం వల్ల తలలో బ్లడ్ సర్కులేషన్ చాలా చురుకుగా



ఉంటుందట.అలాగే శరీరంలోని అవయవాలు కూడా చాలా ఆరోగ్యంగా పనిచేస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. మగవారు సపోటా జ్యూస్ ను ఎక్కువగా తాగడం వల్ల మంచి లాభాలు కలిగి ఉంటాయి.


## ఉడకబెట్టిన వేరుశనగల ప్రయోజనాలు

మనగళం వేరుశనగ ఉపయోగాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి. పలు రకాల వంటకాల్లో కూడా వేరుశనగను ఉపయోగిస్తారు.దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కొందరు స్నాక్స్ లాగా తింటే మరికొందరు వేయించుకొని తింటారు. మరికొందరు ఇతర స్వీట్ల మాదిరి చేసుకొని తింటారు. అయితే వేరు శనగను ఉడకబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి మరింత మంచిది అంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకోండి. మెదడు ఆరోగ్యం.. వేరుశనగ తినడం వల్ల మెదడు షార్ప్ గా ఉంటుందట. బ్రెయిన్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇక ఉడకబెట్టిన పల్లీలు తింటే మెదడు పనితీరు మెరుగుపడటమే కాదు యాక్టీవ్ గా ఉంటుందట. మతిమరుపు సమస్య తగ్గి జ్ఞాపక శక్తి పెరుగుతుంది. పిల్లలకు ఇవ్వడం వల్ల బ్రెయిన్ పెరుగుదల బాగుంటుంది అంటున్నారు నిపుణులు. బరువు నియంత్రణ.. ఉడకబెట్టిన పల్లీల వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్, ప్రోటీన్ లు ఎక్కువగా ఉంటాయి. కొద్దిగా తీసుకున్నా కడుపు నిండిన భావన ఉంటుంది. దీని వల్ల ఆహార పదార్థాలు తీసుకోరు కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. యాంటీ ఆక్సిడెంట్లు.. ఉడకబెట్టిన వేరుశనగ లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా



ఉంటాయి. వీటి వల్ల చర్మానికి, ఆరోగ్యానికి, జుట్టుకు మంచిది. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తో పోరాడుతాయి. అదే విధంగా ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను కూడా తగ్గిస్తాయట.

## విటమిన్ డి లభించే ఫుడ్‌లను తీసుకోండి..




మనగళం శరీరానికి తగినన్ని ప్రోటీన్లు, విటమిన్లు అందితేనే ఆరోగ్యంగా ఉంటాము. మినరల్స్ వంటివి కూడా చాలా అవసరం. కానీ బిజీ షెడ్యూల్ వల్ల, అధిక పనుల వల్ల ఆరోగ్యం మీద దృష్టి పెట్టడం లేదు చాలా మంది.దీంతో ఆసుపత్రుల సంఖ్య, రోగిస్టుల సంఖ్య పెరుగుతుంది. ఇక ఫ్రీగా వచ్చే విటమిన్ డి గురించి, దాని ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మరి ఈ విటమిన్ డి ఉదయం వచ్చే సూర్య కిరణాల వల్లనే కాదు కొన్ని తక్కువ ధరలో లభించే ఫుడ్ లలో కూడా ఉంటుంది. అవేంటి అంటే.. విటమిన్ డి లోపం వల్ల చర్మం, ఎముకలు, రోగనిరోధక శక్తి మీద ప్రభావం పడుతుంది. అందుకే విటమిన్ డి రిచ్ ఫుడ్స్ ను తీసుకోవాలి. ఎముకల ఎదుగుదలకు, రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి, కణాల పెరుగుదల, అభివృద్ధికి తోడ్పడుతుంది విటమిన్ డి. ఈ విటమిన్ డి కొన్ని సహజమైన ఆహారాలలో, లేదంటే సప్లిమెంట్స్ ద్వారా లభిస్తుంది. గుడ్డులోని పచ్చసొన లో కూడా విటమిన్ డి ఉంటుంది. ఒక గుడ్డులోని పచ్చసొనలో 37 ఐయూ విటమిన్ లభిస్తుంది. ఒక 3.5 ఔన్స్ సాల్మన్ ఫిల్లెట్లు 450 ×ఖ విటమిన్ ఉంటుంది. సాల్మాన్, ట్యూనా, సార్డిన్, మకారూన్, హెర్రింగ్ వంటి చేపల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. శరీరంలో అతి ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ డి కూడా ఒకటి కాబట్టి కచ్చితంగా రోజు వారి ఆహారంలో ఈ విటమిన్ ఉండేలా చేసుకోవాలి. వీటి కోసం పుట్టగొడుగులు, ఆవు పాలు కూడా తీసుకోవచ్చు. ఇక ఉదయం కాసేపు ఎండలో నిల్చొంటే చాలు ఫ్రీగా మీకు విటమిన్ డి వచ్చేస్తుంది. కాబట్టి ఫ్రీగా వచ్చే ఈ విటమిన్ ను కాదనకుండా ఉదయం ఎండలో నిల్చొండి. కొన్ని ఆహార పదార్థాలు కూడా తీసుకోండి.

# బరువు తగ్గడం కోసం ఈ పనులు చేస్తే డేంజరే..



మనగళం ఊబకాయం, అధిక బరువు సమస్య ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతుంది. దీని బారిన పడే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు, ఇతర ఆరోగ్య సమస్యలే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. అధిక బరువు ఉన్నవారు ఈ సమస్య నుంచి బయటపడేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. ప్రత్యేకమైన ఆహారం, కొన్ని మందులు తీసుకోవడం, శిక్షణ.. ఇలా తమకు నచ్చిన పద్ధతులను అనుసరిస్తారు. కొందరు రాత్రి భోజనాన్ని మానేస్తారు. అయితే ఇది చాలా ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు. రాత్రి భోజనం శరీరానికి చాలా ముఖ్యం. పడుకునే ముందు శరీరానికి ముఖ్యమైన కేలరీలు, పోషకాలను అందిస్తుంది. 24 గంటల కాలచక్రంలో శరీరం ఎక్కువ సమయం తినకుండా నిద్రపోతుంది. కాబట్టి రాత్రి భోజనం చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి డిన్నర్ స్కిప్ చేయడం వల్ల స్వల్పకాలంలో ప్రయోజనాలు ఉండవచ్చు. అయితే, దీర్ఘకాలంలో ఇది మీ ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ అలవాటు వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇది మీ మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే రాత్రి భోజనం మానేయడం మీ జీవక్రియను ప్రభావితం చేస్తుంది. ఆకలి కోరికలను పెంచుతుంది. ఇది సూక్ష్మపోషకాల లోపానికి దారితీస్తుంది. రాత్రి భోజనం తినకపోవడం వల్ల మీ నిద్ర నాణ్యతపై ప్రభావం చూపుతుంది. మీ శరీరం యొక్క శక్తి స్థాయిలను తగ్గిస్తుంది.

# మార్కెట్లోకి బజాజ్ చేతక్ 3001 ఎలక్ట్రిక్ స్కూటర్..



మనగళం : బజాజ్ ఆటో తన బెస్ట్ సెల్లింగ్ జు఺ శ్రేణి చేతక్‌లో కొత్త మోడల్‌ను విడుదల చేసింది. కంపెనీ బజాజ్ చేతక్ 3001 పేరిట మార్కెట్లోకి విడుదల చేసింది. ఇది చేతక్ 2903 ఎలక్ట్రిక్ స్కూటర్ నుండి నవీకరించబడిన వెర్షన్. చేతక్ 35 జు఺ ప్లాట్‌ఫామ్ ఆధారంగా బజాజ్ చేతక్ 3001లో ఫ్లోర్‌బోర్డ్-మౌంటెడ్, 3.0ెఔష్ట్ర బ్యాటరీ కూడా ఉంది. కంపెనీ ఈ స్కూటర్‌ను రూ. 99,990 ఎక్స్-షోరూమ్ ధరకు విడుదల చేసింది. కొత్త ఫ్లోర్‌బోర్డ్ బ్యాటరీ ఆర్కిటెక్చర్ ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఒకే ఛార్జ్‌లో 127 కి.మీ. పరిధిని ఇవ్వగలదు. దీనితో పాటు.. ఈ స్కూటర్ హెల్మెట్‌లు, షాపింగ్ బ్యాగులను పట్టుకోవడానికి 35ూ పెద్ద బూట్ స్పేస్‌ను కల్పించారు. ఈ స్కూటర్‌లో 750ఔ ఛార్జర్ ఉందని, ఇది కేవలం 3 గంటల 50 నిమిషాల్లో 0 నుండి 80% వరకు ఛార్జ్ అవుతుందని కంపెనీ పేర్కొంది. ఫీచర్ల విషయానికొస్తే..ఈ స్కూటర్‌లో మ్యూజిక్ కంట్రోల్, గైడ్ మీ హోమ్ లైట్లు, హిల్ హోల్డ్ అసిస్ట్, రివర్స్ లైట్, ఆటో-ఫ్లాషింగ్ స్టాప్ లాంప్ ఉన్నాయి. ఈ స్కూటర్ దాని విభాగంలో ఉన్న ఏకైక మెటల్-బాడీ జు఺.

# హైదరాబాద్ టు అడిస్ అబాబా విమాన సర్వీస్ ప్రారంభించిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్

మనగళం : ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్.. హైదరాబాద్ నుంచి అడిస్ అబాబాకు నేరుగా విమాన సర్వీస్‌ను ప్రారంభించింది. మంగళవారం నుంచి ఈ డైరెక్ట్ విమాన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఇంటర్నేషనల్ సర్వీసెస్) టెక్లెహమ్మన్నోత్ జీ యోహన్నెస్ తెలిపారు. హైదరాబాద్ నుంచి వారానికి మూడు సార్లు, అడిస్ అబాబా నుంచి మంగళ, గురు, శని వారాల్లో ఈ విమాన సర్వీసను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఇథియోపియా ఎయిర్‌లైన్స్ ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై నగరాల నుంచి వారానికి 50 ప్రయాణికుల, కార్గో విమాన సర్వీసులను నిర్వహిస్తోందన్నారు. వృద్ధికి అపార అవకాశాలు: భారత్‌లో మెడికల్ టూరిజం శరవేగంగా వృద్ధి చెందుతూ వస్తుండటం ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్‌కు ఎంతగానో కలిసిరానుందని యోహన్నెస్ తెలిపారు. ఇందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లోని హాస్పిటల్స్‌కు ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే రోగులకు ప్రత్యేక సేవలను అందించాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకోసం ప్రధాన హాస్పిటల్స్‌తో ఇప్పటికే చర్చలు సాగిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మెడికల్ టూరిజం ప్యాకేజీ పేరుతో ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. దీంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నట్లు యోహన్నెస్ తెలిపారు. కాగా హైదరాబాద్ నుంచి పూర్తి స్థాయిలో కార్గో సేవలను ప్రారంభించాలని చూస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో




పాక్షికంగా ఫార్మా ఉత్పత్తులను రవాణా చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో ఫార్మా సహా ఐటీ సంబంధిత ఎగుమతి సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు.

# మార్కెట్లో లాభాల స్వీకరణ

మనగళం : మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లలో ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించడంతో మంగళవారం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ముగిశాయి. ఒక దశలో 369 పాయింట్లకు పైగా పతనమైన సెన్సెక్స్.. చివరికి 212.85 పాయింట్ల నష్టంతో 81,583.30 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 93.10 పాయింట్లు కోల్పోయి 24,853.40 వద్ద క్లోజైంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు మళ్లీ కాస్త ఎగబాకడంతో పాటు ఈ వారంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రామాణిక వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో ట్రేడర్లు ముందు జాగ్రత్త ధోరణితో వ్యవహరించారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్లపై త్వరలోనే సుంకాలను ప్రకటించనున్నారన్న వార్తలతో ఔషధ కంపెనీల షేర్లూ ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 21 నష్టాలు చవిచూడగా.. సన్‌ఫార్మా షేరు 2.18 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.67 శాతం వరకు నష్టపోయాయి. గత నెలతో ముగిసిన ఏడాది కాలంలో మ్యూచువల్ ఫండ్ పథకాల్లోని తెలంగాణ ఇన్వెస్టర్ల ఆస్తులు 32.08 శాతం పెరిగాయని మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తెలిపింది. ఫండ్ల నిర్వహణలోని వీరి సగటు ఆస్తులు 2024 మే నాటికి రూ.93,601.95 కోట్లుగా ఉండగా.. 2025 మే నాటికి రూ.1,23,633.60 కోట్లకు పెరిగాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ఆధారంగా విశ్లేషించి మోతీలాల్ ఓస్వాల్ ఈ డేటాను విడుదల చేసింది. మీడియా చానెళ్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా షేర్లను సిఫారసు చేసే మార్కెట్ నిపుణుడు, ఐఐఎఫఎల్ మాజీ డైరెక్టర్ సంజీవ్ భాసిన్‌తోపాటు 11 మందిని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి నిషేధిస్తూ సెబీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. స్టాక్ రికమండేషన్లలో భాగంగా కొన్ని కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచేందుకు సాయపడ్డారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సెబీ ఈ చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియ ద్వారా అయాచితంగా లబ్ది పొందిన రూ.11.37 కోట్లను తమ వద్ద జమ చేయాలని నియంత్రణ మండలి వారిని ఆదేశించింది.

# త్వరలో ఇంటెల్‌లో భారీగా కార్మికుల తొలగింపు

మనగళం : ప్రముఖ టెక్ దిగ్గజం ఇంటెల్ భారీగా ఉద్యోగులు, కార్మికులను ఇంటికి పంపించే పనిలో ఉంది. ఇప్పటికే వేలాది మందిని తొలగించిన ఈ సంస్థ వచ్చే జులైలో మరింత మందిపై వేటు వేయడానికి సిద్ధం అవుతోంది. తదుపరి తొలగింపుల్లో ఫ్యాక్టరీలో పని చేసే 15-20 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం ఉండొచ్చని రిపోర్టులు వస్తోన్నాయి. ఇంటెల్ నూతన సిఇఒగా లిప్ బు టాన్ మార్చిలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆయన పొదుపు చర్యలకు ప్రణాళికలు రూపొందించారు. కంపెనీ విడుదల చేసిన అంతర్గత మెమో ప్రకారం ఇంటెల్‌లో కొత్త విడత తొలగింపులు జులై మధ్యలో ప్రారంభమై నెలాఖరు నాటికి ముగిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నిర్ణయం చాలా బాధాకరమైనదని.. కానీ పరిశ్రమ సవాళ్లను పరిష్కరించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతో అవసరమనం ఇంటెల్ చిప్




మ్యానుఫ్యాక్చరింగ్ చీఫ్ నాగ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇంతక్రితం ఇంటెల్ 2024లో 15,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందులో ఒరెగాన్‌లో 3,000 మంది సిబ్బంది ఉన్నారు. మరోమారు ఒరెగాన్ ఉద్యోగులపై వేటు పిడుగు పడనుందని అంచనా.



## ఒకప్పుడు సింపుల్ బ్యూటీ.. ఇప్పుడు హాట్‌నెస్‌కు హీట్ పుట్టించేలా..

మనగళం : చాలా మంది హీరోయిన్స్ తొలి సినిమాతో పోల్చుకుంటే ఇప్పుడు ఊహించని విధంగా మారిపోయి షాక్ ఇస్తున్నారు. ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇప్పుడు మరింత అందంగా మారి అభిమానులను ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తూ ఉంటారు ఫ్యాన్స్. తాజాగా ఓ క్రేజీ హీరోయిన్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. ఆ ఫోటో చూసి నెటిజన్స్ అవాక్ అవుతున్నారు.ఫొటోలో కనిపిస్తున్న హీరోయిన్ కూడా ఇప్పుడు అభిమానులను షాక్ కు గురిచేస్తుంది. కొంతమంది ఇప్పటికీ ఆమె లేటెస్ట్ ఫోటోలు చూసి నమ్మలేకపోతున్నారు. ఇంతకూ ఆమె ఎవరు. ఇప్పుడు ఎలా మారింది. తెలుగులో ఏ సినిమాలో ఆమె కనిపించింది.? తెలుగులో ఎన్నో సినిమాలు సైలెంట్ గా రిలీజ్ అయ్యి మంచి టాక్ ను సొంతం చేసుకుంటున్నాయి. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకున్న సినిమాల్లో స్నేహగీతం సినిమా ఒకటి. ఈ సినిమా 2010లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాతోనే నటుడు సందీప్ కిషన్ హీరోగా పరిచయం అయ్యాడు. సుందీప్ కిషన్, సుహాని కలిత, చైతన్య కృష్ణ, రియా, వెంకీ అట్లూరి, ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది అందాల భామ శ్రేయా ధన్వంథరి. హైదరాబాదులోని తెలుగు కుటుంబంలో జన్మించిన శ్రేయా ధన్వంతరి, ఢిల్లీ నగరంలో పెరిగింది. వరంగల్లులోని నిట్ లో ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసింది. స్నేహగీతం సినిమా కంటే ముందు ఈ అమ్మడు జోష్ సినిమాలో నటించింది. ఆతర్వాత ఈ అమ్మడు తెలుగులో నటించలేదు. బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కొన్ని సినిమాలు చేసింది. ఆతర్వాత పలు వెబ్ సిరీస్ లోనూ నటించింది. స్కామ్ 1992 తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలు చూస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది. జోష్, స్నేహగీతం సినిమాలో పద్దతిగా కనిపించిన ఆమె ఇప్పుడు హీటు పెంచే హాట్ బ్యూటీగా మారిపోయింది. ఆమె ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.



## కన్నప్ప విడుదలకు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్


మనగళం : మంచు విష్ణు కథానాయకుడిగా.. మంచు మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న కన్నప్ప సినిమాపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆరోపిస్తూ సినిమా విడుదలను ఆపివేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ మంగళవారం విచారణకు రాగా.. సినిమా విడుదలను ఆపివేయాలనే పిటిషనర్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. అలాగే ఈ వివాదంకి సంబంధించి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సీఈఓ, ప్రాంతీయ కార్యాలయ అధికారి, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దర్శకుడు ముఖేష్ కుమార్, అలాగే నటులు మోహన్ బాబు, విష్ణు, కన్నెగంటి బ్రహ్మానందం, పి. వెంకట ప్రభుప్రసాద్, సప్తగిరిలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేసింది. అలాగే సినిమా విడుదలైన తర్వాత అభ్యంతరకర విషయాలు ఏమైనా ఉంటే, వాటిని తొలగించేలా ఆదేశిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. దీంతో, 'కన్నప్ప' చిత్రం విడుదలకు హైకోర్టు నుంచి పరోక్షంగా గ్రీన్ సిగ్నల్ లభించినట్టయింది.

## విజయ్, రష్మిక రిలేషన్ షిప్‌లో ఉన్నది నిజమేనా?



మనగళం నేషనల్ క్రష్ రష్మిక మందన్నా- స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. రష్మిక- విజయ్ ఒకే చోట కనిపించిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ జోరుగా ప్రచారం సాగుంతోంది. హల్‌చల్‌గా మారినా మరో పోస్ట్: తాజాగా ఈ సూపర్ జోడీ ముంబయి విమానాశ్రయంలో కలిసి కనిపించారు. విజయ్ , రష్మిక ఇద్దరు ఒకే కారులో పక్కపక్కన కూర్చొని ప్రయాణించిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. వీరిద్దరు మంచి స్నేహితులని రష్మిక, విజయ్ అప్పట్లో ఓ సినిమా ప్రమోషన్స్‌లో తెలియజేశారు. అయితే ఇద్దర్లో ఎవరి సినిమా విడుదలైన ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటారు. అలానే రష్మిక నటించిన 'కుబేరా' రిలీజ్‌కు సిద్ధం కావడంతో విజయ్ ఆల్ ది బెస్ట్ చెబుతూ తాజాగా పోస్ట్ పెట్టారు. అలాగే సినిమా టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమాని ఉద్దేశించి దేవరకొండ ట్విట్టర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. అందులో ఇలా రాశారు.

## 'హరిహర వీరమల్లు'కి పోటీగా వస్తున్న విజయ్ 'కింగ్‌డమ్'.!




మనగళం : రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

## శాంటో, రహీం అజేయ శతకాలు



మనగళం బంగ్లాదేశ్, శ్రీలంక జట్ల మధ్య గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్టుతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 202527 సైకిల్‌కు తెరలేచింది. మొదట బ్యాటింగ్ చేపట్టిన బంగ్లాదేశ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసి పటిష్టస్థితిలో నిలిచింది. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో, మాజీ కెప్టెన్ ముష్ఫికుర్ రహీం అజేయ శతకాలతో కదంతొక్కారు. దీంతో బంగ్లాదేశ్ తొలి రోజు ఆటలో పైచేయి సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన బంగ్లాకు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్ అనముల్ హక్ (0) ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. మరో ఓపెనర్ షద్మన్ ఇస్లాం (14) కూ డా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయాడు. మాజీ సారథి మోమినుల్ హక్ (29) పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. దీంతో బంగ్లాదేశ్ 45 పరుగులకే మూ డు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. ఈ దశలో కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో, సీనియర్ బ్యాటర్ రహీం అసాధారణ బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. ఇద్దరు లం క బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు నడిపించారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన నజ్ముల్ 14 ఫోర్లు, ఒక సిక్స్‌తో 136 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక రహీం 186 బంతుల్లో ఐదు ఫోర్లతో అజేయంగా 105 పరుగులు చేశాడు. ఇద్దరు ఇప్పటికే నాలుగో వికెట్‌కు అజేయంగా 242 పరుగులు జోడించారు.

## టి20 సిరీస్‌లో అరుదైన రికార్డు



మనగళం స్కాట్లాండ్ వేదికగా జరుగుతున్న ముక్కోణపు టి20 సిరీస్‌లో అరుదైన రికార్డు నమోదైంది. నేపాల్, నెదర్లాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫలితం కోసం మూడు సూపర్ ఓవర్లు అనివార్యమయ్యాయి. తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. విక్రమ్‌జీత్ సింగ్ (30), తేజ నిడమనూరు (35), సఖిబ్ జుల్ఫికర్ 25 (నాటౌట్) జట్టును ఆదుకున్నారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ టైగా ముగిసింది. ఇక ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించారు. ఈ ఓవర్‌లో ఇరు జట్లూ చెరో 19 పరుగులు చేశాయి. దీంతో మరో సూపర్ ఓవర్ నిర్వహించక తప్పలేదు. ఇందులో కూడా ఇరు జట్లు చెరో 17 పరుగులు సాధించాయి. ఈ పరిస్థితుల్లో ఫలితాన్ని తేల్చేందుకు మూడో సూపర్ ఓవర్‌ను నిర్వహించారు. కానీ ఈసారి నెదర్లాండ్స్ పైచేయి సాధించింది. లయన్ కాచెట్ ఒక్క పరుగు ఇవ్వకుండానే రెండు వికెట్లను పడగొట్టాడు. ఇక తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్ సిక్స్‌తో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. కాగా, టి20 చరిత్రలో ఓ మ్యాచ్‌లో ఫలితం కోసం మూడు సూపర్ ఓవర్‌లను నిర్వహించడం ఇదే తొలిసారి. గతంలో చాలా రెండు సూపర్ ఓవర్‌లలో ఫలితం తేలింది. కానీ నెదర్లాండ్స్, డచ్ మ్యాచ్‌లో మాత్రం మూడో సూపర్ ఓవర్‌లో ఫలితం వచ్చింది. ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే ఈ మ్యాచ్ చిరకాలం గుర్తుండి పోవడం ఖాయం.

## ఆ ఇద్దరు దిగ్గజాలు కలిస్తే శుభ్‌మాన్ గిల్



మనగళం ఇంగ్లండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీం ఇండియా సిద్ధమవుతోంది. ఈసారి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండాలనే భారత జట్టు ఇంగ్లండ్‌తో తలపడుతోంది. యువ క్రికెటర్ శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో జట్టు బరిలోకి దిగుతోంది. ఈ క్రమంలో శుభ్‌మాన్ జట్టును ఎలా ముందుకు నడిపిస్తాడా.. అనే విషయంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ శుభ్‌మాన్ గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మాన్ గిల్ అని ఆయన అన్నారు. తన పాడ్‌కాస్ట్‌లో బట్లర్ మాట్లాడుతూ.. "శుభ్‌మాన్ తన ఆటతీరుతో ఆకట్టుకుంటాడు. అతను మాట్లాడేప్పుడు చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు.. కానీ, మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మాన్ గిల్ అని నా అభిప్రాయం. అతను వారిద్దరి నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ, ఆటపై తనదైన సొంత ముద్ర వేస్తాడు. టెస్ట్ క్రికెట్‌కి కెప్టెన్‌గా వ్యవహరించడం దేశంలో మూడో లేదా నాలుగో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి హోదా లాంటిది. గిల్ క్రీజ్‌లో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని.. ఆ తర్వాత అతను కెప్టెన్‌గా ఉండాలని కోరుకుంటాడు. అంటే రెండు పాత్రలకు అతను న్యాయం చేస్తాడు" అని అన్నారు.

## జట్టుతోనే హర్షిత్ రానా



మనగళం బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అరంగేట్రం చేసిన భారత యువ పేసర్ హర్షిత్ రానా టీమ్ ఇండియాతో పాటు ఉండనున్నాడు!. భారత్-ఏ తరపున ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన హర్షిత్ రానా ఇంగ్లాండ్ లయన్స్‌తో నాలుగు రోజుల మ్యాచ్‌లో 27 ఓవర్లలో 99 పరుగులకు ఓ వికెట్ తీసుకున్నాడు. బెకెన్‌హామ్‌లో భారత్‌తో జరిగిన టూర్ గేమ్‌లోనూ హర్షిత్ రానా బరిలో నిలిచాడు. టూర్ గేమ్ ముగించుకుని భారత-ఏ క్రికెటర్లు స్వదేశానికి తిరిగి వస్తుండగా.. హర్షిత్ రానా మాత్రం శుభ్‌మన్ గిల్‌సేనతో పాటు తొలి టెస్టు వేదిక లీడ్స్‌కు చేరుకున్నాడు. లండన్ నుంచి మంగళవారమే భారత క్రికెటర్లు లీడ్స్‌కు చేరుకున్నారు. తల్లి అనారోగ్యంతో భారత్‌కు తిరిగొచ్చిన చీఫ్ కోచ్ గౌతం గంభీర్ సైతం మళ్లీ ఇంగ్లాండ్‌కు చేరుకున్నాడు. మంగళవారమే టీమ్ ఇండియాతో చేరనున్నాడు. 'భారత జట్టులో కొందరు పేసర్లకు గాయాల సమస్య ఉంది. అందుకే హర్షిత్ రానాను బ్యాకప్‌గా నిలుపుకున్నారు. అధికారికంగా అతడిని జట్టులోకి తీసుకోలేదు. బ్యాకప్ ప్లేయర్‌గానూ గుర్తించలేదు. కానీ లీడ్స్‌లో భారత డ్రెస్సింగ్‌రూమ్‌లో హర్షిత్ రానా ఉండనున్నాడు. పరిస్థితులను బేరీజు వేసుకుని ఏదైనా నిర్ణయం ఉండవచ్చు' అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.

## వర్క్‌లోడ్‌తోనే వద్దనుకున్నా! టెస్టు కెప్టెన్సీపై జశ్‌ప్రీత్ బుమ్రా

మనగళం బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రవిచంద్రన్ అశ్విన్ వీడ్కోలు పలుకగా.. ఐపీఎల్18 సమయంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్టుల నుంచి తప్పుకున్నారు. కెప్టెన్, మాజీ కెప్టెన్ రిటైర్‌మెంట్‌తో భారత్ నాయకత్వ సంక్షోభంలో కూరుకుంది. ఆస్ట్రేలియాతో తొలి, ఆఖరు టెస్టుల్లో కెప్టెన్సీ వహించి విమర్శకుల మెప్పు పొందిన జశ్‌ప్రీత్ బుమ్రా తదుపరి సారథిగా వస్తాడని అందరూ ఊహించారు. కానీ యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ కెప్టెన్‌గా ఎంచుకుంది. కెప్టెన్సీ రేసులో నిలిచినా జశ్‌ప్రీత్ బుమ్రాను పక్కనపెట్టడంపై పలు కథనాలు వెలువడ్డాయి. టెస్టు కెప్టెన్సీ అంశంపై పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా తొలిసారి స్పందించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీ ప్రసారదారుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దినేశ్ కార్తీక్‌కు బుమ్రా పలు విషయాలు వెల్లడించాడు. 'కెప్టెన్సీ అంశంలో ఎటువంటి ఆసక్తికర కథలు లేవు. నన్ను పక్కనపెట్టారు, నన్ను తీసేశారు అంటూ ఎటువంటి వివాదం, పతాక శీర్షికలకు తావు లేదు. రోహిత్, విరాట్ వీడ్కోలుకు ముందే ఐపీఎల్ సందర్భంగా ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌పై బీసీసీఐతో మాట్లాడాను. నా ఫిట్‌నెస్ పర్యవేక్షకులు, నాకు శస్త్రచికిత్స చేసి వైద్యుడిని సైతం సంప్రదించాను. నేను ఓ నిర్ణయానికి రావడానికి ముందే అందరితో మాట్లాడాను. నా వర్క్‌లోడ్ విషయంలో నేను తెలివిగా ఉండాలనే అంశంపై నాకు స్పష్టత వచ్చింది. ఇదే విషయాన్ని ఫోన్ చేసి బీసీసీఐకి చెప్పాను. టెస్టు కెప్టెన్సీ అంశంలో నన్ను పరిగణనలోకి తీసుకోవద్దని అన్నాను. ఆ సమయంలో కెప్టెన్‌గా బీసీసీఐ నావైపు చూసింది. అప్పుడు నేను 'నో' చెప్పాను. ఎందుకంటే ఐదు టెస్టుల సిరీస్‌లో నేను మూడు మ్యాచులే ఆడతానని చెప్పటం డ్రెస్సింగ్‌రూమ్‌లో మంచి సందేశం ఇవ్వబోదు. జట్టుకు అది ఏమాత్రం మంచిది కాదు. నేను ఎప్పుడూ టీమ్ ఫస్ట్. అందుకే టెస్టు కెప్టెన్సీ వద్దనుకున్నాను' అని బుమ్రా అన్నాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310